ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జనవరి 18, 2026 | సంపుటి - 22 | సంచిక 116 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ఇరాన్‌లో అస్థిర పరిస్థితులు

6

**భారత్ హెచ్చరికతో స్వదేశానికి పౌరులు**

**రెండు విమానాల్లో పలువురిక రాక**

**న్యూఢిల్లీ, నినాదం:**

ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి.

## ఇక సంగారెడ్డి న ఉంచి పోటీ చేసేది లేదు

**కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**సంగారెడ్డి, (నినాదం):**



కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. తాను జీవితంలో సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీని.. నేను సంగారెడ్డికి పిలిచి అవమానించానేమో అని ఫీల్ అయ్యాను. నాకోసం ఆయన సంగారెడ్డికి వచ్చారు. నన్ను గెలిపించాలని గట్టిగా ప్రచారం చేశారు.

## గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

**ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం**





**న్యూఢిల్లీ,జనవరి17(నినాదం):**

గణతంత్ర దినోత్సవం`2026 సందర్భంగా అన్ని రాష్ట్రాలకు భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా తరువాయి 2లో..

# పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం





- పాలమూరుకు అన్యాయం చేసిన కేసీఆర్
- పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు
- బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం
- రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : సీఎం రేవంత్



దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందన్నారు.

**మహబూబ్‌నగర్,జనవరి17(నినాదం):**

కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు`రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట`కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్ల పాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు`రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు తరువాయి 2లో..

## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటన

- సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్
- అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సీఎం
- అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి

**వరంగల్, నినాదం:**

ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

- రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా



**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల పక్రియలో కీలక ముందడుగు పడిరది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది.

## మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ సన్నద్ధం

2

- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
- మున్సిపల్ పోరులోనూ బిజెపి హవా చాటుతాం
- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా



**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు.

## తుగ్లక్ పాలన ఎంతో చూస్తున్నాం

- సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీసేలా చర్యలు
- పోరాటం ఆపేది లేదు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జనవరి17(నినాదం):**



హైదరాబాద్, సికింద్రాబాద్ కు ఎంతో చరిత్ర ఉందని.. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తుగ్లక్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం.. ప్రత్యక్షంగా తుగ్లక్ అంటే ఎలా ఉంటాడో కనిపిస్తుందని విమర్శించారు. మొట్టమొదటి పని టీఎస్‌ను టీజీగా చేశారు.. దీనివల్ల ఏ పేదవాడికి న్యాయం జరిగిందో తెలియదు.. తెలంగాణ తల్లిని తీసేసి కాంగ్రెస్ తల్లిని తీసుకొచ్చి పెట్టారన్నారు. తరువాయి 2లో..

## తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుదారులకు తృణమూల్ అండతో దేశానికి నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ

2

**కోల్‌కతా,జనవరి17(నినాదం):**

బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రథమార్థంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.



బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు.

## నంద్యాలలో దారుణ ఘటన

**పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకుని ఆత్మహత్య**

**నంద్యాల, నినాదం:**



5

నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ జి ఓ కాలనీ లలిత నగర్ లో శనివారం దారుణం జరిగింది. తన పిల్లలకు విషాన్ని ఇచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. టూ టౌన్ సిఐ తెలిపిన వివరాల ప్రకా రం సుధా మల్లికా (26), ఉదయ్ లకు ఐదు ఏళ్ల కిందట వివాహం అయింది. వీరు గత కొంత కాలంగా లలిత నగర్‌లో నివాసముంటున్నారు

## బంగ్లాలో ఆగని హింస

మరో హిందూ యువకుడి దారుణ

వివరాలు 2

## లక్కీడ్రాల పేరుతో మోసాలు

- అలాంటి వారిని బొక్కలో తోస్తాం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- సీపీ సజ్జన్నార్ హెచ్చరిక



## అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

2

**కారు పల్టీలు కొట్టడంతో ఇద్దరు టీచర్ల మృతి**

**మరో ముగ్గురు టీచర్లకు తీవ్ర గాయాలు**





అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులున్న కారు.. స్కూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## గ్రామస్థాయిలో ఉద్యోగుల అటెండెన్స్

**పేస్ రికగ్నేషన్‌కు ప్రభుత్వం నిర్ణయం**

**అమరావతి, నినాదం:**





గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పని తీరును మరింత పర్యవేక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల అటెండెన్స్ కోసం ఫేస్ రికగ్నిషన్ ఆధారిత మొబైల్ యాప్‌ను తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. ఇకపై ఈ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యాలయ సమయాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆలస్యం, గైర్హాజరు లాంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు.

## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

2

**నేడు బయలుదేరనున్న ప్రత్యేక బృందం**

ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరనున్నారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రత్యేక ప్రోత్సాహం
- గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు సిఎం శంకుస్థాపన
- 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న చంద్రబాబు
- ఓ మైలు రాయి అన్న పవన్ కళ్యాణ్



5 వివరాలు

**కాకినాడ, నినాదం:**

గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం అని అన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) హెచ్చరించింది. ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

# ఇక సంగారెడ్డి నుంచి పోటీ చేసేది లేదు

అంతగా ఆయన ప్రచారం చేసినప్పటికీ ఇక్కడి ప్రజలు నన్ను ఓడిరచారు. నేను చాలా ఆవేదన చెందాను. అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయను' అని అన్నారు. రాహుల్ గాంధీ నా భుజంపై చేయివేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడిగితే.. నన్ను ఇక్కడి వారు ఓడిరచారు. నా జీవితంలో ఈ ఓటమి మరిచిపోలేనిది. నా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు. సంగారెడ్డిలోని మేధావులు, కొందరు పెద్దలు మాత్రమే. రేపటి రోజు సంగారెడ్డిలో నా భార్య నిర్మలా పోటీచేసినా నేను ప్రచారానికి రాను. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తాను. కానీ.. సంగారెడ్డిలో మాత్రం చేయను' అంటూ జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవు తుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పని చేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రాంతాల్లో నాయకులు అక్కడే ఉండాలని, బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

# అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**సూర్యాపేట, నినాదం:**

అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులున్న కారు.. స్కూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం.. శనివారం స్కూళ్లు తెరుచుకోవడంతో రోజువారీ విధుల్లో భాగంగా నల్గొండ నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు కారులో బయలుదేరారు. అయితే.. అర్వపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయుల్లో కస్తూర్బా గాంధీ ఏఎస్‌వో కల్పన అక్కడికక్కడే మృతి చెందారు. హెడ్‌మాస్టర్ గీత పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులు ప్రస్తుతం.. సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే.. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో తుంగతుర్తిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఓ కారులో తుంగతుర్తికి వెళ్తున్నారు. ఈ క్రమంలో అరవపల్లి వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తుంగతుర్తి కస్తూర్బా విద్యాలయంలో ఎస్వోగా పనిచేస్తున్న కల్పన (40) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న గీతకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో తుదిశ్వాస విడిచారు. డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు కావడంతో 108లో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ`1, ఎస్టీ`1, బీసీ`3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ`17, ఎస్టీ`5, బీసీ`38, జనరల్`61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ ` ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్` ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్` బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్` బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ ` బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్` మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్` మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్` జనరల్, జీహెచ్ఎంసీ ` మహిళ (జనరల్) నల్లగొండ కార్పొరేషన్` మహిళ (జనరల్) కు కేటాయించారు.

# లక్కీడ్రాల పేరుతో మోసాలు

హైదరాబాద్ :

సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

# పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం

చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది



ఎకరాలు ఉండేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటన

మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు.

మేడారంలో జరుగుతున్న సమ్మక్క`సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడిరచారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్ని వర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తు చేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికల పైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి




క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్దిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లే నని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్దిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

# బంగ్లాలో ఆగని హింస

ఢాకా :

బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడిరచాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హాషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హాషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హాషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

**అమరావతి, నినాదం:**

ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరనున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో తొలి రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు 20కు పైగా దేశాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై చర్చించనున్నారు. ఇక, 4 రోజుల పర్యటనలో మొత్తం 36 కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఐబీఎం , గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మెర్స్క్ వంటి ప్రముఖ సంస్థల సీఈవోలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే స్విట్జర్లాండ్, యూఏఈతో పాటు పలు దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం చంద్రబాబు అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుందని అధికారులు తెలిపారు. దావోస్ పర్యటన పూర్తయ్యాక ఈ నెల 23న సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారని వెల్లడిరచారు.

# గ్రామస్థాయిలో ఉద్యోగుల అటెండెన్స్

ఇక, ప్రస్తుతం రీ`సర్వే కార్యక్రమాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మాత్రం ఈ అటెండెన్స్ యాప్ నుంచి తాత్కాలిక మినహాయింపు ఇవ్వనున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఫీల్డ్‌లో పని చేస్తున్న వారి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచింది. కాగా, ఇటీవల కొంతమంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆఫీసుల్లో అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదులు అధికారుల దృష్టికి వచ్చాయి. ప్రజలకు సక్రమంగా సేవలు అందడం లేదని, కార్యాలయాల్లో ఉద్యోగులు కనిపించకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి అని సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. కాగా, ప్రజలకు నేరుగా సేవలు అందించే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఉద్యోగుల పని తీరును మెరుగుపరచడం, జవాబుదారీతనం పెంచడం లక్ష్యంగా ఈ ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ యాప్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక, ఈ కొత్త విధానం అమలుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందనున్నాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# తిరుగు ప్రయాణంలో ఎపి ప్రజలు

**ప్రయాణికులతో కిటకిటలాడిన బస్టాండ్లు**

విజయవాడ :

సొంత గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్న ప్రజలు తిరిగి నగరబాట పట్టారు. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనం అయ్యారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల బస్ స్టేషన్లు ప్రయాణికులతో నిండిపోయాయి. వివిధ ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఇక.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న రూట్లలో ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. స్పెషల్ బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలే వసూళ్లు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. దీంతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేందుకే ప్రజలు మొగ్గుచూపుతున్నారు. మరోవైపు విజయవాడ `హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతోంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ వై`జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పాయి. సర్వీస్ రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేశారు. ఆ ప్రాంతంలో తాత్కాలిక రోడ్లను వేశారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణం సాఫీగా సాగుతోంది. వాహనాల సంఖ్య పెరిగినా ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రయాణాలు ముందుకు సాగుతున్నాయి. అధికారులు డ్రోన్ కెమెరాలు, సీసీటీవీలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

**మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని**

కోల్‌కతా :

భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌవ్‌డా` నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

# సికింద్రాబాద్ అస్తిత్వ పరిరక్షణ కోసం పోరాటం

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీని అడ్డుకున్న పోలీసులు**

హైదరాబాద్ : సికింద్రాబాద్ చుట్టూ రాజకీయ రగడ రాజుకుంది. సికింద్రాబాద్‌కు ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌కు మద్దతుగా 'సికింద్రాబాద్ బచావో' పేరుతో ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. అయితే ఈ ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోగా, ర్యాలీ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ సీపీ హెచ్చరించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**

ప్రజల దగ్గరికి పాలన పోవాలని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వీకేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారని.. కొత్త గ్రామాలు మండలాలు రెవెన్యూ డివిజన్లు జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని.. హైదరాబాదులోనూ వార్డులను జోన్లను పెంచడం జరిగిందన్నారు. వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.. మా పార్టీని ఆహ్వానించడం జరిగిందని.. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వార అన్నారు.



సికింద్రాబాద్లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు.. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చేరుపడం కోసం కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.. 'అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి అధికారం ఇచ్చింది ప్రజలు వారికి మంచి చేయాలని.. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేయడం లేదు.. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు.. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నారు.. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు.. ప్రజల కోరిక మేరకు ప్రజాప్రతినిధులని కోరిక మేరకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తామని సిద్ధంగా ఉన్నాం.. కానీ నిన్న రాత్రి వరకు అనుమతి ఉందని చెప్పి, ఇప్పుడు అనుమతి లేదని చెప్పి వేలాది మందిని కార్పొరేటర్లను, మాజీ కార్పొరేటర్ లను పార్టీ సీనియర్ నాయకులను సాధారణ ప్రజలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు.. ఇంత అరాచకంగా అక్రమంగా పనిచేస్తున్న ప్రభుత్వం అధికారం శాశ్వతంగా కాదని గుర్తుపెట్టుకోవాలి.. ఇప్పుడున్న పదవిలో ఎల్లకాలం కొనసాగరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాసయాదవ్, కాలె యాదయ్య, కెపి వివేకానంద, ఎమ్మెల్సీలు దేశపతి, వాణి తదితరులు పాల్గొన్నారు.




# అశ్వాపురంలో క్రీడా సందడి

## హోరాహోరిగా ఎమ్మార్పీఎస్ క్రికెట్ టోర్నీ

**అశ్వాపురం, జనవరి 17 (నినాదం)**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ 20వ క్రికెట్ టోర్నమెంట్శ.నివారం జరిగిన మ్యాచ్‌లు హోరాహోరీగా కొనసాగాయి. జరిగిన మ్యాచ్‌లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, తుర్రం వారి గూడెం సర్పంచ్ కుంజా జాను, సీతారాంపురం సర్పంచ్ సప్కా పిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తెల్లం వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరై తిలకించారు.ఈ సందర్భంగా పాములపల్లి లెవెన్ – ఆర్కే లెవెన్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో ఆర్కే లెవెన్ జట్టు విజయం సాధించింది. గెలుపొందిన ఆర్కే లెవెన్ జట్టు సభ్యులను అతిథులు అభినందించారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన గద్దల రామకృష్ణకు బహుమతిని ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ క్రికెట్ టోర్నీ నిర్వాహకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం సభకు సర్వం సిద్ధం

## ముఖ్యమంత్రి ఖమ్మం పర్యటనను జయప్రదం చేయండి
## డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపు

**ఖమ్మం ప్రతినిధి,జనవరి 18:(నినాదం)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా పర్యటనకు సర్వం సిద్ధమైందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మద్దులపల్లి నర్సిం గ్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, పైలాన్, గ్రీన్‌మా ట్ అలంకరణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ... నేడు జి ల్లా పర్యటనలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థా పనలు, ప్రారంభాలు చేయనున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికి, అనంతరం నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణు లకు పిలుపునిచ్చారు.అలాగే శాసనమండలి మాజి సభ్యులు, శాసనసభ మాజి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రస్తుత–మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామికవాదులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా అన్ని నియోజక వర్గాల కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్‌టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, పుచ్చకా యల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, మూడు ముంతల గంగరాజు యాద వ్, కిలారి అనిల్ కుమార్, ఏలూరి రవికుమార్, గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 17 (నినాదం):**

గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాపిరెడ్డి మరణించిన నేపథ్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుఃఖ సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తదనంతరం నిజామాబాద్ రూరల్ మండలం సారంగాపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందిన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మోపాల్ మండలం బోర్గాం (పి) గ్రామంలో సుదర్శన్ రెడ్డి తల్లి మరణంతో అక్కడి కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామాల సర్పంచులు, ఎ ఎం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు భాగరెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట, కొడిపందాలపై ఉక్కుపాదం మోపుతున్న ఎస్సై

## జూదరుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్న ఎస్సై సాయికిషోర్ రెడ్డి

**దమ్మపేట, జనవరి 17(నినాదం):**




మండలంలోని పేకాట, కోడిపందాలు నిర్వహిస్తున్న జూదరులపై ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఉక్కుపాదం మోపుతున్నారు. మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నరన్నా పక్క సమాచారంతో సిబ్బందితో కలిసి పేకాట స్తావరంపై మెరుపు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి 6650 నగదు మరియు పేక ముక్కలు స్వాధీన పరుచుకున్నారు. ఈ క్రమంలోనే నాగుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి దగ్గర నుండి 6280 నగదు మరియు నాలుగు మోటర్ సైకిల్లు స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇద్దరు పరారీలో ఉన్నారని సమాచారం అలాగే తొట్టిపంపు గ్రామ శివారులో కోడిపందెలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపు తీసుకొని వారి వద్ద రెండు కోడి పుంజులు మరియు 3250 నగదు, ఒక మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకోవడం జరిగింది. పేకాట, కోడిపందాలు నిర్వహిస్తూ పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికిషోర్ రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు లక్ష్మణ్ మరియు వీర పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపులో మిషన్ డ్రైవర్ మృతి

## ప్రమాదమా? లేక హత్య?
## మృతుడి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి
## అక్షరమహిళా డిమాండ్



మణుగూరు జనవరి 17 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తిల్లాపురం పంచాయతీ పరిధిలోని గోదావరి ఇసుక ర్యాంకులో శనివారం తెల్లవారు జామున జెసిబి మిషన్ డ్రైవర్ మృతి పలు అనుమానాలకు తావిస్తుందని రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ....... మిషన్ డ్రైవర్ రంజిత్ జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగినట్లు వారి పేర్కొన్నారు. తెల్లవారుజామున చలికాలం గోదావరి స్థానానికి వెళ్లడం గోదావరి మునిగి చనిపోవడం సంఘటన వాస్తవ రూపంలో నమ్మశక్యంగా లేదని వారు ఆరోపించారు. మిషన్ డ్రైవర్ నిజంగా స్థానానికి వెళ్ళాడా? లేక? స్నానం పేరుతో హతమార్చారా పలు అనుమానాలు భావిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఇదే విషయంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి నిజ నిజాలునిగ్గు తేల్చాలని వారి డిమాండ్ చేశారు. ఇసుక రాంపులు పేరుతో అక్రమ రహదారులు నిర్మించి గోదావరి, వాగులను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నట్లు వారు ఆరోపించారు. లారీ ల రాకపోకల కోసం నిబంధనకు విరుద్ధంగా రహదారుల నిర్మిస్తున్నట్లు వారు ఆరోపించారు. వే బిల్లులు లేకుండానే హైదరాబాదు లాంటి పట్టణాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా తుంగలోకి తొక్కి కాంట్రాక్టులు కోట్ల రూపాయలు దోసుకుంటున్నారని వారు విమర్శించారు. ఇసుక అక్రమ రవాణా కోసం పనిచేసే కార్మికుల ప్రాణాలు కూడా హరించి వేస్తున్నట్లు వారు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అర్ధరాత్రి రెండు గంటల తర్వాత కూడా ఇసుక లోడింగ్ పనులు చేస్తున్నట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు వాపోతున్నట్లు వారి పేర్కొన్నారు. నిద్రాహారాలు లేకుండా పని చేయించడం వల్లే ప్రమాదాలు మరణాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల సహజ సంపదని ఇసుకను బయట వ్యక్తులు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాల్సిన ర్యాంపులు శ్రమ దోపిడీ కేంద్రాలుగా మారాయ అని వారు ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చి మృతి చెందిన బాధితుల కుటుంబానికి న్యాయం జరగాలంటే పారదర్శకంగా విచారణ తప్పనిసరిగా జరపాలని వారి డిమాండ్ చేశారు. అనుమానాస్పద మృతిగా కాకుండా అన్ని కోణాల్లో కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇసుక ర్యాంపుల్లో పనిచేస్తున్న కార్మికులకు భద్రతా ప్రమాణాలు లేవని వారికి కనీసం బీమా, వైద్య సదుపాయాలు ఏమీ కల్పించడం లేదని వారు ఆరోపించారు. ఇసుక కోరి వాళ్ళ దౌర్జన్య కాండలో మరో కార్మికుడు మృతి చెందకు ముందే ప్రభుత్వం స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నట్లు వారి పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణాపై గతంలో ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఇసుక కాంట్రాక్టర్లు కొందరు అధికారులు అండదండలు చూసుకొని రెచ్చిపోతున్నట్టుగా వారి పేర్కొన్నారు. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీస్ మైనింగ్ శాఖలతో సంయుక్త విచారణ జరపాలని వారి డిమాండ్ చేశారు. ఇసుక కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి ర్యాంపు అనుమతులను రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. లేదంటే ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారి హెచ్చరించారు. ఇసుక దోపిడీకి అడ్డుకట్ట వేయకపోతే మరిన్ని విషాదాలు తప్పని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, బోయిన రేణుక, పార్వతి సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 17 (నినాదం):**

జక్రానపల్లి మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్ శివప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరంలోని గుపనపల్లి బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో శివప్రసాద్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. తాజాగా జరిగిన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన శివప్రసాద్‌తో పాటు వారి యూత్ సభ్యులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నమ్మకాన్ని కలిగించాయని కాంగ్రెస్‌లో చేరడానికి కారణమని వారు తెలిపారు. అనంతరం డిచ్పల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి



భూపతిరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, మునిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామచందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు టీ.సాగర్, పవన్, నికిల్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## పేదల ఇళ్లలో గృహజ్యోతి వెలుగులు
## గృహజ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లుల పంపిణీ

**ఆర్మూర్, జనవరి 17 ( నినాదం):**

తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, అర్హులైన ప్రతి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మోర్తాడ్ మండల సుంకేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.సి. గంగాధర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని సుంకేట్ గ్రామంలో గృహజ్యోతి పథకం కింద విద్యుత్ బిల్లుల మాఫీ పొందిన లబ్ధిదారులకు పోస్టింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎం.సి. గంగాధర్ మాట్లాడుతూ.. పేద కుటుంబాలపై విద్యుత్ భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా వందలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుంకేట్ గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు మల్లికార్జున్, ఎల్.ఐ. రాజేషుడు, ఎల్.ఎం. హరికృష్ణ,రామకృష్ణ. స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి జీరో బిల్లుల (పోస్టింగ్ కాపీలు)ను అందజేశారు. తమకు ఉచిత విద్యుత్ అందడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు వెంటనే వేయాలి

## భూక్య చందులాల్

**ఆశ్వాపురం, జనవరి 17 (నినాదం)**



రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే వేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్య చందులాల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండగ లోపే రైతులకు రైతు భరోసా డబ్బులను అకౌంట్లో జమ చేస్తామని సీఎం చెప్పిన మాటలకే భరోసాలేదాఅన్నారు. గత సీజన్లో ఎన్నో వాతావరణ అవాంతరాలను ఎదుర్కొని సేద్యంలో తీవ్ర నష్టాలను సవి చూసిన రైతులు వాటిని అధిగమిస్తూనే రబీ వ్యవసాయానికి సిద్ధమయ్యారన్నారు. అయితే ముఖ్యమంత్రి పండుగకు ముందు రైతు భరోసా అంశంపై రైతులకు తీపి కబురు తెలపడంతో వారు ఎంతగానో ఆశపడ్డారన్నారు. రైతు భరోసా సహాయం ద్వారా ఎకరాకు రూ. 6 వేలు వస్తే విత్తనాలకు ఇతర ఖర్చులకు ఉపయోగపడతాయి అన్న రైతు ఆశలకు నీళ్లు జల్లినట్లుందన్నారు. ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చకపోయినా పర్వాలేదు గానీ వారిని ఆశపెట్టి నిరాశకు మాత్రం గురి చెయ్యొద్దన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసాను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ చిలకల వెంకట నరసయ్య



**ఖమ్మం, జనవరి 17(నినాదం):**

రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం కు చెందిన గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ జోనబోయిన పాపయ్య గారి తండ్రిగారైన జోన బోయిన బోధయ్య మరియు ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన బడిగడుగుల చుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన శనివారం నాడు జరిగిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కన్న తండ్రి లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిపోతుందని, కన్న తండ్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కుటుంబమును ఈ స్థాయికి తీసుకుని వచ్చిన వారి స్మృతులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, విచారం వ్యక్తం చేశారు. ఎలాంటి సహకారం కావాలన్నా బాధ్యతగా మేము సహకరించగలమని అఖిలభారత యాదవ మహాసభ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిల భూపతి, బండారు ప్రభాకర్, గ్రామ పెద్దలు కోటిరెడ్డి,బట్ట కోటి, సైదులు, బడుగడుగుల రామయ్య, బడగడుగుల లాలయ్య, చేతుల నాగేశ్వర రావు, కేత బోయిన లక్ష్మయ్య, కేత బోయిన లాలయ్య, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో ఐదు మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ ఖరారు..

## మహిళలకు సముచిత ప్రాతినిధ్యం దిశగా లాటరీ విధానం..
## ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళా రిజర్వేషన్ కేటాయింపు: ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 17 (నినాదం):**

లాటరీ పద్ధతి ద్వారా ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులను ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయించే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వ హించారు. ఈ కార్యక్రమం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ వార్డులలో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో రిజర్వేషన్ కేటాయింపును లాటరీ పద్ధతిలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించిన వార్డుల వారీ రిజర్వేషన్ వివరాల ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు స్పష్టంగా వివరించామని అన్నారు. సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీల్లో ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వర్గాల వారీగా మహిళలకు కేటాయించా ల్సిన వార్డులను లాటరీ విధానంలో ఎంపిక చేశారు. ఈ ప్రక్రియను ని బంధనల ప్రకారం పూర్తి చేశామని ఇంచార్జ్ కలెక్టర్ శ్రీజ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, సంబంధిత మున్సిపల్ కమి షనర్లు, అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డీటీ అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట పశు వైద్య సేవలు

## జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రూప్ కుమార్

**పాలేరు జనవరి 17( నినాదం)**



రైతు ముంగిట పశు వైద్య సేవలు అందించేందుకు సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో పి.రూప్ కుమార్ తెలిపారు. మండలంలోని రాయగూడెం లో శనివారం గోపాలమిత్ర ఆధ్వర్యంలో ప్రత్యేక శిభిరం ను నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జిల్లా లో 248 గోపాలమిత్రల ద్వారా రైతులకు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు. అందుకు గోపాలమిత్ర ద్వారా ఏర్పాటు చేస్తున్న వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోపాలమిత్ర వైద్య సేవలతో రైతులు పశు సంతతిని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా లో రైతుల సౌకర్యార్థం మరిన్ని వైద్య శిభిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గోపాలమిత్ర లకు అందాల్సిన పెండింగ్ ప్రోత్సాహకాలను సోమవారం నాటికి అందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వరరావు, సర్పంచ్ బోయిన వేణు, ఉప సర్పంచ్ ప్రేమకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.కిషోర్, చెరువుమాదారం వైద్యాధికారి డాక్టర్. సాహితీ, గ్రామ పెద్దలు నంబూరి రామారావు, బైరు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపల్ 4వ వార్డు ఆశావహుల్లో గోల్కొండ వెంకన్న

**డోర్నకల్/మరిపెడ జనవరి 17(నినాదం)**

మరిపెడ మున్సిపల్ కౌన్సిలర్ రిజర్వేషన్లను ఎన్నికల కమిషన్ ప్రకటించిన నేపథ్యంలో వివిధ వార్డు ల్లో తమ ఆర్థిక, కుల బలం చూపిస్తూ బరిలో నిలిచేందుకు పలువురు సిద్ధమవుతున్నారు.ఎస్సీ జనరల్ స్థానంగా రిజర్వ్ కాబడిన పట్టణ కేంద్రం లోని 4వ వార్డు బరిలో నిలిచేందుకు గోల్కొండ వెంకన్న ఆసక్తి చూపుతున్నారు. గత దశాబ్ద కాలం గా బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇంచార్జిగా కొనసాగుతున్న వెంకన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వర్గాల్లో గట్టి పట్టు ఉండటంతో పాటు ఆర్థిక బలం కలిగిన వ్యక్తి గా ఉన్నారు.దీంతో పాటు బీ ఆర్ ఎస్ అధిష్టానం ఆశిస్తే తాను ఆశావహుల్లో ఉన్నట్లు తెలుస్తుంది.అందరికీ సుపరిచితుడైన గోల్కొండ వెంకన్న ఈ మేరకు బీఆర్ ఎస్ పెద్దలను ప్రసన్నం చేసుకుందుకు తన సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నేతలతో కలిసి పావులు కదుపుతున్నారు.



# మళ్లీ మొదలైన రాజధాని రగడ

**జగన్ వ్యాఖ్యలతో పరస్పర విమర్శలు**

**లక్ష్యం మేరకు నిర్మాణం**

**సాగితేనే ప్రజల్లో భరోసా**

**అమరావతి, జనవరి17(నినాదం):** ఇటీవల మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ వ్యాఖ్యలతో మరోమారు రాజధాని రగడ రాజుకుంది. అమరావతిని రివర్ బేసిన్‌లో నిర్మిస్తున్నారని జగన్‌తో పాటు, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలను అధికార పార్టీ నేతలు గట్టిగా తిప్పికొడుతున్నారు. నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడం ఏమిటని జగన్ ప్రశ్నిస్తున్నారు. నదులకు, నాగరికతకు మధ్య విడదీయరాని బంధం అనాదిగా ఉందన్న విషయం జగన్‌కు తెలియదని సిఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. నదులు ఉన్న చోటే నాగరికత వెల్లివిరిసింది. ప్రపంచంలో అనేక మహా నగరాలు నదీ తీరాలలోనే నిర్మితమయ్యాయి. అనేక నగరాల మధ్య నుంచి నదులు ప్రవహిస్తున్నాయి. అమెరికా ఆర్థిక రాజధానిగా పేరొందిన న్యూయార్క్ నగరం హడ్సన్ నదీ తీరం వెంబడి నిర్మితం కాలేదా? సీన్ నదీ తీరం వెంట ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్, ఇంగ్లండ్ రాజధాని లండన్ నగరం థేమ్స్ నదీ తీరం వెంట, ఇటలీ రాజధాని రోమ్ నగరం టైబర్ నది వెంట, నైలు నదీ తీరంలో ఈజిప్టు రాజధాని కైరో, చైనాలోని షాంఘై నగరం యాంగ్జి నదీ తీరం వెంట నిర్మితమైనవే కదా అని ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇదే సందర్భంలో సింధూనాగరికత గురించి జగన్ తెలుసుకోవాలన్నారు. తరచుగా లండన్ వెళ్లే జగన్ రెడ్డి అక్కడ థేమ్స్ నదిని చూసే ఉంటారు కదా అని టిడిపి శ్రేణులు విమర్శలకు దిగారు.



అంతెందుకు గోల్కొండ నవాబులు హైదరాబాద్ నగరాన్ని మూసీ నది ఒడ్డునే నిర్మించారు కదా అన్నారు. అయితే 2019కి ముందు జగన్ మాట్లాడిన మాటలకు ఇపపుడు మాట్లాడే మాటలకు పొంతన లేకుండా ఉంది. సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అంటున్నారు. తాగునీటి అవసరాలు తీరడానికి రాజధాని నదీ తీరంలో నిర్మించాలని గతంలో చెప్పిన విషయాన్ని విస్మరించారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని, కనీసం 30 వేల ఎకరాల భూమి ఉండాలని, అమరావతిని రాజధానిగా ప్రకటించినందున తాను కూడా తాడేపల్లిలో ఇల్లు నిర్మించుకున్నానని చెప్పారు. 2019లో అధికారంలోకి రాగానే రాజధానిని ఒక కులం వారి కోసమే కడుతున్నారని నిందలు వేసారు. అమరావతిని శ్మశానంతో, ఎడారితోనూ పోల్చారు. భూములు ఇచ్చిన రైతులను అనేక విధాలుగా వేధించి అవమానాలకు గురిచేశారు. ఇప్పుడు రివర్ బేసిన్ అనే కొత్త రాగం అందుకున్నారు. తాను అమరావతిని రాజధానిగా వ్యతిరేకిస్తున్నానని స్పష్టంగా చెప్పారు. అమరావతి నిర్మాణాన్ని ఏదో ఒక విధంగా అడ్డుకోవాలన్నదే జగన్ నిర్ణయంగా ఉందని తెలుస్తోంది. అందుకే రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ప్రకటించకుండా అడ్డుకొనే ప్రయత్నాలకు తెరలేపారు. అందులో భాగంగానే రివర్ బేసిన్ అనే వాదాన్ని తెరమీదకు తెచ్చారు. ఉమ్మడి ఎపి విభజన జరిగిన పదకొండున్నర సంవత్సరాల తర్వాత రాజధాని నిర్మాణం చర్చనీయాంశంగా మార్చాలని చూస్తున్నారు. తన ఐదేళ్ల పాలనలో జగన్ రాజధాని లేకుండా చేశారు. అమరావతి విషయంలో సజ్జల రామకృష్ణా రెడ్డి జగన్ వ్యాఖ్యలను సానుకూలంగా మార్చే యత్నం చేశారు. గత ఎన్నికల్లో పదకొండు సీట్లకే పరిమితమైనప్పటికీ రాజధాని విషయంలో ఆయన వైఖరి మారలేదని ఇప్పుడు స్పష్టమైంది. రాజధాని అవసరమే లేదని చెబుతున్న జగన్ ,ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుద్ధీ జ్ఞానం లేవని ఆరోపించారు. అయితే అమరావతిని అద్భుతమైన నగరంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలలు కంటున్నారు. దక్షిణాదికే తలమానికంగా రాజధాని నిర్మాణం కావాలని చంద్రబాబు ఉబలాట పడుతున్నారు. విమర్శలు ఎలా ఉన్నా ఇక ఉన్నది మూడేళ్ల కాలమే. ఈ లోగా రాజధాని నిర్మాణం పూర్తి చేసి తన సత్తా ఏమిటో చాటాలి. వీలైనంత త్వరగా రాజధానిలో పౌర సౌకర్యాలు కల్పించడంతో పాటు నిర్మాణాలను పూర్తి చేయాలి. అమరావతిని ఆవాసయోగ్యంగా మార్చగలిగితే ఎవరు అధికారంలో ఉన్నా అభివృద్ధి దానంతటదే జరుగుతుంది. ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేయడం ఎంత ముఖ్యమో ఇళ్ల నిర్మాణం జరగడం కూడా అంతే ముఖ్యం. రాజధాని అంటే కార్యాలయాలు మాత్రమే కాదు, ప్రజలతో కళకళలాడాలి. ఇందుకోసం ఇళ్ల నిర్మాణాలను ప్రోత్సహించాలి. ఆవాస ప్రాంతాలలో పౌర సౌకర్యాల కల్పనకు ప్రాముఖ్యతను ఇవ్వాలి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. అప్పుడే జనసాంద్రత పెరుగుతుంది.

## రాష్ట్రానికి రాజధాని అవసరం లేదన్న జగన్.. ప్యాలెస్‌లు కట్టుకున్నారు



**ఆత్మకూరు, జనవరి14(నినాదం):** రాష్ట్రానికి రాజధాని అవసరం లేదన్న మాజీ సీఎం వైయస్ జగన్ తనకోసం మాత్రం ప్యాలెస్ లు కట్టుకున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి పర్యటించారు. అనంతసాగరం మండలం ఎగువపల్లి గ్రామంలో విపిఆర్ అమృతధార మినరల్ వాటర్ ప్లాంట్లను, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మర్రిపాడు మండలం రాజుపాలెం గ్రామంలో వాటర్ ప్లాంట్, సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మర్రిపాడు సాగు, తాగునీరు లేని మెట్టప్రాంతమని పేర్కొన్నారు. అటువంటి ప్రాంతానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రానికి రాజధాని అవసరం లేదని చెప్పిన వైయస్ జగన్ తన కోసం మాత్రం ప్యాలెస్ లు నిర్మించుకున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్, బెంగళూరుల్లో ప్యాలెస్ లు నిర్మించుకున్నారని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వివాదం నేపథ్యంలో మాట్లాడుతూ.. సోమశిల, కండలేరు వెళ్లి వైసీపీ నాయకులు ఏం చూస్తారని ప్రశ్నించారు. రెండు జలాశయాలు నిండు కుండల్లా ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అడ్డుపడొద్దని హితవు పలికారు.

## కడప డిజిటల్ అరెస్ట్ కేసులో కీలక పరిణామం



**కడప, జనవరి14(నినాదం):** కడప జిల్లా బద్వేల్‌లో సంచలనం సృష్టించిన 'డిజిటల్ అరెస్ట మోసం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. పోలీసుల వివరాల ప్రకారం బద్వేల్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ప్రసాద్‌ను లక్ష్యంగా చేసుకున్న తొమ్మిది మంది సైబర్ నేరగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేటుగాళ్లు బాధితుడికి ఫోన్ చేసి అతని పేరుపై అక్రమ నగదు లావాదేవీలు, మానవ అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయని భయపెట్టారు. సీబీఐ, ముంబై పోలీసుల పేరుతో నకిలీ ఐడెంటిటీ కార్డులు చూపిస్తూ బాధితుడిని సుమారు మూడు నెలల పాటు 'డిజిటల్ అరెస్ట పేరుతో ఒకే గదిలో బంధీగా ఉంచారు. బయటకు వెళ్తే అరెస్ట్ చేస్తామని, పరువు పోతుందని బెదిరించి వివిధ విడతల్లో మొత్తం రూ. 72 లక్షల రూపాయలను తమ ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. ఈ క్రమంలోనే బాధితుడికి నకిలీ ఎఫ్ఐఆర్‌లు, కోర్టు వారెంట్లను పంపి నమ్మించారు. బాధితుడు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన కడప పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన తొమ్మిది మంది నిందితుల నుంచి రూ. 5 లక్షల నగదుతో పాటు, మోసాలకు ఉపయోగించిన పలు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా దేశవ్యాప్తంగా పలువురిని ఇదే తరహాలో మోసం చేస్తున్నట్లు విచారణలో తేలింది. చట్టంలో 'డిజిటల్ అరెస్ట అనే పద్ధతి లేదని, ఎవరైనా పోలీస్ లేదా సీబీఐ అధికారులమని ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు. ఈ కేసు విచారణలో భాగంగా మరింత మంది నిందితులు ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ పేరుతో గత ప్రభుత్వం కుట్ర చేసింది



**అమరావతి, జనవరి17(నినాదం):** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో గత వైసీపీ ప్రభుత్వం ఏపీ ప్రజలపై కుట్ర చేసిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. నెల్లూరు జిల్లా పరిధిలోని అనంతసాగరం మండలంలో ఉన్న ఉప్పలపాడు గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రైతులకు రాజముద్ర కలిగిన పట్టా పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరులో ఇప్పటికే 5,486 పట్టా పాసు పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. గత ప్రభుత్వంలో పట్టా పాసు పుస్తకాలపై వైయస్ జగన్ బొమ్మ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ పేరుతో ప్రజల ఆస్తులను దోచుకునేందుకు యత్నించారని విమర్శలు గుప్పించారు. సర్వే రాళ్లపై కూడా జగన్ ఫోటో ముద్రించి ప్రజాధనం వృధా చేశారని ఎద్దేవా చేశారు. కానీ కూటమి ప్రభుత్వం రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలను అందజేస్తూ రైతులకు భరోసా కల్పిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి పక్షాలు పని చేస్తున్నాయని తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో చరిత్ర సృష్టించాం

**మంత్రి నాదెండ్ల మనోహర్**



**అమరావతి, జనవరి17(నినాదం):** ఈసారి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. ధాన్యం కొనుగోళ్లలో చరిత్ర సృష్టించామని తెలిపారు. వైసీపీ పాలనలో ధాన్యం కొనుగోళ్ల విషయం రైతులు, కౌలు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని .. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు తెలిపారు. రైతులు కోరుకున్న మిల్లుల్లోనే ధాన్యాన్ని అమ్మే అవకాశం ఇచ్చినట్లు తెలిపారు.

## రాజధానిపై అవగాహన ఉందో లేదో తెలియట్లేదు



**అమరావతి, జనవరి17(నినాదం):** వైసీపీ అధినేత వైయస్ జగన్‌కు రాజధానిపై అవగాహన ఉందో లేదో తెలియట్లేదని మంత్రి కొలుసు పార్థసారథి విరుచుకుపడ్డారు. ఈ విషయమై శనివారం ఆయన మాట్లాడుతూ అమరావతిపై విషం చిమ్మేలా మాజీ సీఎం మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజధానులు నదుల ఒడ్డునే ఉన్నాయన్నారు. రాజధాని ఏర్పాటు చేసేందుకు జగన్ ప్రయత్నించలేదన్నారు. అమరావతిని ఎడారి, శ్మశానంతో జగన్ పోల్చారని గుర్తు చేశారు. అంతేకాకుండా రాజధానికి భూములిచ్చిన రైతులను జగన్ అవమానించారన్నారు. హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు చివాట్లు పెట్టినా కూడా వైసీపీ అధినేతలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. రాజధాని రైతులు జగన్ హయాంలో న్యాయ స్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టారన్నారు. వారి పాదయాత్రకు కూడా జగన్ అడ్డంకులు సృష్టించారన్నారు. అందుకే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తాము ఏం చేసినా నడుస్తుందని విర్రవీగుతూ.. అధికారంలోకి వస్తామని తప్పులపైన తప్పులు చేశారన్నారు. దీంతో ప్రజలు వైసీపీ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారన్నారు. ప్రజల మనోభావాలను గుర్తించ లేపోయామని ఎన్నికల తరువాత స్వయంగా ఆ పార్టీ కీలక నేత సజ్జల రామకృష్ణా రెడ్డి అంగీకరించారని తెలిపారు.

## పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగాలి

**మంత్రి సత్యకుమార్ యాదవ్**



**ధర్మవరం, జనవరి17(నినాదం):** పజలంతా పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో రథ మండపాన్ని నిర్వహించారు. పనుల ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య ఆహ్వానితులుగా మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. పూజాధికాల నిర్వహణ అనంతరం రథ మండప పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోరుకున్నారు. ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి వారు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. ప్రతి కుటుంబం ఆర్థిక ప్రగతిని సాధించి సామాజికంగా మరింత ఎదగాలని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం ఉండాలని, అభివృద్ధి పరుగులు పెట్టాలన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి రథ మండప నిర్మాణం ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి, ధర్మవరం సాంస్కృతిక వైభవాన్ని మరింత పెంచడానికి దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. రథ మండప పనుల ప్రారంభోత్సవంలో భాగమవ్వడం ఆనందంగా ఉందన్నారు.

## అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్‌కు అరుదైన గౌరవం



**అమరావతి, జనవరి17(నినాదం):** రిపబ్లిక్ డే వేడుకల వేళ భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికకు అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొనాల్సిందిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ నుంచి ఆమెకు అధికారికంగా ఆహ్వాన లేఖ అందింది. శ్రీసత్యసాయి జిల్లాలోని అమరాపురం పరిధిలోని తంబాలహట్టి గ్రామంలో ఉన్న ఆమె నివాసానికి అధికారులు విచ్చేశారు. రాష్ట్రపతి తరపున ఆహ్వానాన్ని దీపికకు స్వయంగా అందజేశారు. ఇటీవల జరిగిన తొలి అంధుల మహిళా టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టును అద్భుతంగా నడిపించి, టైటిల్ విజేతగా నిలిపిన దీపిక ప్రతిభను గుర్తించిన రాష్ట్రపతి ఈ ఆహ్వానం పంపారు. దేశ రాజధానిలో అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకలను స్వయంగా వీక్షించే అవకాశం లభించడం తన అదృష్టమని, ఇది తన జీవితంలో మర్చిపోలేని గౌరవమని దీపిక ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. క్రీడల్లో అంధుల ప్రతిభను గుర్తించి ఇలాంటి పెద్ద వేదికపై గౌరవించడం తమకెంతో స్ఫూర్తినిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ అపురూప గౌరవానికి గాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు దీపిక ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక సామాన్య నేపథ్యం నుంచి వచ్చి దేశం గర్వించేలా జట్టును నడిపించిన దీపికకు లభించిన ఈ ఆహ్వానం క్రీడా లోకంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో హర్షాతిరేకాలు కలిగిస్తోంది.

# శ్రీకాళహస్తిలో తమిళ వ్యక్తి హల్‌చల్




**శ్రీకాళహస్తి, జనవరి17(నినాదం):** శ్రీకాళహస్తీశ్వరాలయ సమీపంలో తమిళ వ్యక్తి హల్ చల్ చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో తమిళనాడుకు చెందిన అన్నాదొరై అనే వ్యక్తి హఠాత్తుగా వీరంగం సృష్టించాడు. దేవాలయం వెలుపల ఉన్న సిసి కెమెరాలను ధ్వంసం చేయడమే కాకుండా, అక్కడ పార్క్ చేసి ఉన్న కార్ల అద్దాలను పగులగొట్టేందుకు యత్నించాడు. ఆ వ్యక్తి ప్రవర్తనతో భయాందోళనకు గురైన భక్తులు, స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. గమనించిన ఆలయ భద్రతా సిబ్బంది అతడిని చాకచక్యంగా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ అనూహ్య ఘటనతో ఆలయ పరిసరాల్లో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అదుపులోకి తీసుకున్న అన్నాదొరైని పోలీసులు తనిఖీ చేయగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అతడి వద్ద నుంచి భారీ సంఖ్యలో డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు అనేక బ్లేడ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అసలు ఈ కార్డులు ఎక్కడివి? అతను బ్లేడ్లను ఎందుకు దగ్గర ఉంచుకున్నాడు? ఆలయ పరిసరాల్లో అలజడి సృష్టించడానికి గల కారణాలేమిటి? అనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. సదరు వ్యక్తి మానసిక పరిస్థితి సరిగ్గా లేక ఇలా చేశాడా లేక ఏదైనా కుట్ర కోణం ఉందా అనే విషయాలను ఆరా తీస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో శ్రీకాళహస్తి ఆలయ పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# వివేక హత్య కేసు.. మరోసారి సుప్రీంకు సునీత



**అమరావతి, జనవరి17(నినాదం):** వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించాలని కోరుతూ ఆయన కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి సుప్రీంకోర్టులో మరో అప్లికేషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణను కేవలం ఇద్దరి పాత్రకే పరిమితం చేస్తూ హైదరాబాద్ సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన పాక్షిక ఉత్తర్వులను ఆమె ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు. వివేకా హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులు, పెద్దల పాత్రను బయటపెట్టాలంటే పూర్తిస్థాయి దర్యాప్తు అవసరమని ఆమె కోర్టుకు విన్నవించారు. గతంలో జస్టిస్ సుందరేశ్ ధర్మాసనం దర్యాప్తు కొనసాగింపుపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ కోర్టు కేవలం పరిమిత అంశాలకే అనుమతినిచ్చింది. ఈ నేపథ్యంలో ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సునీత దాఖలు చేసిన తాజా అప్లికేషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో దర్యాప్తు అసంపూర్తిగా ఉందని, అనేక కోణాల్లో నిజాలు వెలుగులోకి రావాల్సి ఉందని సునీతారెడ్డి తన అప్లికేషన్‌లో పేర్కొన్నారు. సీబీఐ సమర్పించిన నివేదికల్లోని అంశాలను పరిగణనలోకి తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని కోరారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు హైదరాబాద్ సీబీఐ ప్రత్యేక కోర్టు విచారణ జరిపినప్పటికీ, విచారణను కేవలం ఇద్దరికే పరిమితం చేయడం వల్ల కేసులోని లోతైన కుట్ర కోణం వెలుగులోకి రాదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుల బెయిల్ రద్దు, సాక్షుల భద్రత వంటి అంశాలు కూడా ఈ వివాదంతో ముడిపడి ఉన్నాయి. సుప్రీంకోర్టు వచ్చే వారం చేపట్టబోయే విచారణలో సీబీఐ దర్యాప్తు పరిధిపై ఎలాంటి స్పష్టత ఇస్తుందోనన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఈ కేసు రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చలకు దారితీసిన సంగతి తెలిసిందే.

# ప్రయాణికులకు మంత్రి మండిపల్లి గుడ్ న్యూస్

- **మహిళలకు యథావిధిగా ఉచిత బస్సు ప్రయాణం**

**అమరావతి, జనవరి17(నినాదం):** ఏపీఎస్ ఆర్టీసీ ప్రయాణీకులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గుడ్ న్యూస్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రాష్ట్రంలోని ప్రయాణీకులకు తీపి కబురును అందించారు. పండుగ నేపథ్యంలో బస్సు చార్జీలను పెంచడం లేదని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాబట్టి ప్రయాణికులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బస్సుల సంఖ్యను కూడా పెంచడం జరిగిందని.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఈ ఏడాది బస్సు చార్జీలు పెంచే ప్రతిపాదనలేవి ప్రభుత్వం వద్ద లేవన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడం, ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆర్టీసీకి ఆదాయం సమకూర్చుకోవడంపై సంస్థ ఫోకస్ చేసిందని వివరించారు. అదే విధంగా పండుగ నేపథ్యంలో ప్రైవేటు ట్రావెల్స్ పై నిఘా ఉంచామన్నారు. చార్జీలను ఇష్టారీతిన పెంచితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఒకవేల చార్జీలను పెంచితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఆర్టీఏ అధికారులు రంగంలోకి దిగారన్నారు. ప్రజలకు పండుగపూట ఇబ్బందులు లేకుండా చూసేందుకు అన్ని జాగ్రత్తలను తీసుకుంటున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్





**గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రత్యేక ప్రోత్సాహం**

**గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు సిఎం శంకుస్థాపన**

**2027 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న చంద్రబాబు**

**గ్రీన్ అమ్మోనియా ఓ మైలు రాయి అన్న పవన్ కళ్యాణ్**

**కాకినాడ, జనవరి17(నినాదం):** గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం అని అన్నారు. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు అననారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం అని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుందని అన్నారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం అన వివరించారు. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం అని పవన్ అన్నారు.

# నంద్యాలలో దారుణ ఘటన

- **పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకుని ఆత్మహత్య**

**నంద్యాల, జనవరి17(నినాదం):** నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎన్ జి ఓ కాలనీ లలిత నగర్ లో శనివారం దారుణం జరిగింది. తన పిల్లలకు విషాన్ని ఇచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. టూ టౌన్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం సుధా మల్లికా (26), ఉదయ్ లకు ఐదు ఏళ్ల కిందట వివాహం అయింది. వీరు గత కొంత కాలంగా లలిత నగర్ లో నివాసముంటున్నారు. వీరికి 5 ఏళ్ల బాబు, 6 నెలల పాప ఉన్నారు. ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. మల్లికా మృతికి కుటుంబ కలహాలే కారణంగా ప్రాథమిక విచారణలో తేలినట్లు సిఐ తెలిపారు. ఆమెది హత్యనా.. లేక ఆత్మహత్యనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సిఐ చెప్పారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని సమగ్ర విచారణ చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా ? తమ అమ్మాయిని అత్తా ఆడపడుచులు, భర్త కలిసి కొట్టి చంపారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# మేడారం మహాద్భుతం

## వందేళ్లు నిలిచేలా మహా జాతర పనులు
## మహాకుంభమేళ తరహాలో ఆదివాసీల జాతర

**ఆదివాసీల ఆత్మగౌరవం.. వీర నారీమణుల త్యాగానికి ప్రతీక... తెలంగాణ గౌరవం, అస్తిత్వానికి ఆనవాలుగా నిలిచే వనదేవతల జాతర ఈసారి చరిత్రలో లిఖించేలా జరిపేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంగా నిలిచే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర ప్రతి రెండేళ్లకోసారి గిరిజన, ఆదివాసీలు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి మాత్రం అందుకు భిన్నంగా తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి శాశ్వత పనులతో మేడారం వనదేవతల జాతర కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పేలా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మేడారం (నినాదం)

### కీలకంగా మారనున్న కేబినెట్ మీటింగ్
### నేడు మేడారంకు సీఎం రేవంత్‌రెడ్డి రాక
### ఏర్పాట్లలో అధికార యంత్రాంగం భద్రత కట్టుదిట్టం

**ములుగు జిల్లా మేడారం అరణ్యంలో..**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అరణ్యంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతర ఈనెల 28 నుంచి నాలుగు రోజులపాటు జరుగనుంది. గత ప్రభుత్వం మహా కుంభమేళా తరహాలో మహా జాతరను నిర్వహించగా ఈసారి మహాజాతర సరికొత్త చరిత్రను లిఖించబోతున్నది. రెండేళ్ల తర్వాత నిర్వహించుకునే ఈ జాతరను కాంగ్రెస్ ప్రభుత్వం, నయా మేడారంగా ఆవిష్కరించబోతోంది. వెయ్యేళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉండే శాశ్వత నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది.

**అడుగడుగునా శిల్పకళా అందాలు**

ఈసారి మేడారంలో జరుగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర ఒక ప్రత్యేకత చాటుకొంటున్నది. సరికొత్త శిల్ప కళా అందాలు.. అడుగడుగునా కోయల జీవన శైలి ఉట్టిపడే చిత్రాలు కనువిందు చేయనున్నాయి. ప్రకృతి, సంస్కృతి, భక్తి, సమ్మేళనంగా నిలిచే వన జాతర మహాద్భుతంగా మారబోతోంది. రెండు వందల ఏళ్లయినా చెక్కు చెదరకుండా ఏర్పాటు చేసే కట్టడాలు.. సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేసేలా ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రానైట్‌తో గద్దెలు, వాటి చుట్టూ స్తంభాలు, స్వాగత తోరణాలు, శిల్పాలు.. ఇలా తల్లుల ప్రాంగణాలు సరికొత్త రూపు సంతరించు కుంటున్నాయి. మేడారం అభివృద్ధి పనుల కోసం సర్కారు రూ.251 కోట్లను కేటాయించగా, ఇందులో గద్దెల విస్తరణ కోసం రూ.101కోట్లు ఖర్చు చేస్తున్నారు.

**తల్లుల చరిత్ర తెలిసేలా**

గిరిజనుల ఆచార సంప్రదాయాలకు తగ్గట్టుగా సమ్మక్క-సారక్క తల్లుల చరిత్ర అందరికీ తెలిసేలా ఆళ్లగడ్డ శిల్పులు రాళ్లకు ప్రాణం పోస్తున్నారు. కోయల వద్ద దొరికిన 930 ఏళ్ల నాటి తాళపత్ర గ్రంథాల ఆధారంగా ఏడు వేల శిల్పాలు, చిహ్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క, సారక్క, పగిడిద్దరాజు, గోవిందరాజు, కోయల ఇష్టదైవాలకు ప్రతిరూపంగా భావించే పులి, జింక, దుప్పి, పావురం, ఏనుగు, నెమలి, మొసలి, పశుపక్ష్యాదులకు అందమైన రూపు ఇస్తున్నారు. కోయల జీవనశైలి, ఆచార సంప్రదాయాలు, గొట్టుగోత్రాలకు ప్రతిరూపంగా భావించే సూర్యచంద్రులు, త్రిశూలం, నెలవంక, బండి చక్రాలు, అడ్డు, నిలువు గీతలకు స్తంభాలపై చోటు దక్కింది. వీటికి









**గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా..**

వంద టన్నుల బరువు ఉండే రాయిపై గిరిజన సంస్కృతీ. సంప్రదాయాలు ఉట్టిపడేలా శిల్పాలను ఏర్పాటు చేస్తున్నారు. చారిత్రక కట్టడాల తరహాలో రాతి గోడలతో ప్రాకారం పునర్ నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 మీటర్ల ప్రాకారం నిర్మాణం జరుగుతోంది. వీటి మధ్య ఎనిమిది స్వాగత ద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. 40 అడుగులతో మూడు, 30 అడుగులతో ఐదు గోడలు ఉంటాయి. గద్దెల ప్రాంగణానికి ఎదురుగా కొంత దూరంలో 50 అడుగులతో ప్రధాన ద్వారం ఏర్పాటు చేయనున్నారు.



### మేడారం అభివృద్ధికి కేటాయించిన నిధులు... పనులు



మేడారం అభివృద్ధికి రూ.251 కోట్లు..
గద్దెల విస్తరణకు రూ. 101 కోట్లు 930 ఏళ్ల నాటి తాళపత్ర గ్రంథాల ఆధారంగా శిల్ప రూపకల్పన..
750మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన 7వేలకు పైగా శిల్పాలు
4,000 టన్నుల గ్రానైట్..
46 స్తంభాలు.. 271 చ.మీ విస్తీర్ణంలో ప్రాకారం
8 స్తంభాలతో వృత్తాకార గద్దెల నిర్మాణం..
50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం
40 అడుగుల వెడల్పుతో 3 స్వాగత తోరణాలు
30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలు
బండారి, మర్రి, వెదురు, వేప,
ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షాలు
140రకాల ఆయుర్వేద మొక్కలు నాటుతున్నారు.





తోడు సమ్మక్క- సారలమ్మ వంశానికి చెందిన సుమారు 250 కోయల ఇంటి పేర్లు, వారి మూలాలను శిలలపై చెక్కారు. ఈ నిర్మాణంతో అడవి బిడ్డల చరిత్రను భావితరాలు తెలుసుకునే అవకాశం లభించింది.

**కేబినెట్ మీటింగ్ చరిత్రలో నిలిచేలా**

మేడారం మహాజాతరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించే కేబినెట్ మీటింగ్ అత్యంత కీలక ఘట్టం కానుంది. ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి మేడారం చేరుకోవడం.. 19న గద్దెల శాశ్వత పునరు ద్ధరణ పనులను అధికారికంగా ప్రారంభించనున్నారు.. 28 నుంచి 31 వరకు జరిగే మహాజాతర ఏర్పాట్లను ప్రారంభిం చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18న మేడారం చేరకుని అదేరోజు మంత్రి వర్గ సమావేశం అక్కడే జరగనుంది. దీంతో మంత్రి వర్గం, ముఖ్య ఐఏఎస్ అధికారులు అక్కడికి చేరుకోనున్నారు. ఈ మంత్రి వర్గ సమావేశం మేడారం చరిత్రలో మైలురాయి కానుందని చర్చ జరుగుతోంది.

**మంత్రుల పర్యవేక్షణలో**

రెండేళ్లకోసారి జరిగే మేడారం వనదేవతల మహా జాతర సందర్భంగా ఈసారి జరిగే జాతరను మహద్భుతంగా నిర్వహించేలా ప్రభుత్వం అన్నిఏర్పాట్లు చేస్తుంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ముందుకు వెళ్తుండగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కల పర్యవేక్షణలో మేడారం మహా జాతర పనులు పకడ్బందీగా కొనసాగుతున్నాయి. ఆధ్యాత్మికతతో పాటు ఆదివాసీ జీవన విధానాన్ని వెయ్యేళ్ళ పాటు భవిష్యత్ తరాలకు చూపించే విధంగా సరికొత్తగా రూపుదిద్దుతున్నారు. నిత్యం పనులను పర్యవేక్షిస్తూ చరిత్రలో నిలిచేలా మహాజాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

---

## నినాదం మార్కెట్

### రూ. వెయ్యి ఇన్వెస్ట్ చేస్తే
# రూ.11.57 కోట్లు సొంతం
### చేసుకునే ఛాన్స్ ఎలాగంటే..!

తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులందరూ కోరుకుంటారు. ఈ లక్ష్యం చేరుకునేందుకు ఉపకరించే పెట్టుబడి సాధనమే 'ఎన్‌పీఎస్ వాత్సల్య యోజన'. చిన్న పిల్లల పేరిట ఇందులో పెట్టుబడి పెడితే వారి భవిష్యత్తుకు చక్కని భద్రత లభిస్తుంది (ఛీరా ఛ్ఖ్యిశ్రీఛు).

ఇన్వెస్ట్‌మెంట్ ఇలా..
'ఎన్‌పీఎస్ వాత్సల్య'లో నెల నెలా రూ.1000 పెట్టుబడి పెట్టిన కొన్నేళ్ల తరువాత కళ్లు చెదిరే మొత్తాన్ని సొంతం చేసుకోవచ్చని అనుభవజ్ఞులు చెబుతున్నారు. నవజాత శిశువులు మొదలు 18 ఏళ్ల లోపు మైనర్ల పేరిట ఎన్‌పీఎస్ వాత్సల్య పథకంలో పెట్టుబడి పెట్టొచ్చు. దీర్ఘకాలికంగా ఇది మంచి రాబడిని ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు 60 ఏళ్ల పాటు నెలకు



రూ.వెయ్యి చొప్పున పెట్టుబడులను కొనసాగిస్తే మొత్తం రూ.11.57 కోట్ల సంపద సమకూరే అవకాశం ఉంటుందని అనుభవజ్ఞులు చెబుతున్నారు. ముఖ్యంగా చివరి 20 ఏళ్లల్లో సంపద వృద్ధి అమితంగా ఉంటుందని అంటున్నారు. ఇలాంటి దీర్ఘకాలిక పెట్టుబడుల్లో ఏటా 14 శాతం సగటు వార్షిక వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉంది. కాంపౌండింగ్ విధానంలో దీర్ఘకాలిక పెట్టుబడులు వేగంగా వృద్ధి చెందడమే ఈ స్థాయి రాబడులకు కారణమని ఫైనాన్షియల్ నిపుణులు చెబుతున్నారు.

ఇక వాత్సల్య పథకంలోని పెట్టుబడులను అవసరమైన సందర్భాల్లో పాక్షికంగా వెనక్కు తీసుకునే సౌలభ్యం కూడా ఉంది. విద్య, మెడికల్ ఎమర్జెన్సీ అవసరాల కోసం పెట్టుబడిలో గరిష్ఠంగా 25 శాతం వరకూ వెనక్కు తీసుకోవచ్చు. అయితే, పథకంలో చేరిన మూడేళ్ల తరువాతే ఇలాంటి విత్‌డ్రాల్స్‌కు అవకాశం ఉంటుంది. అది కూడా 18 ఏళ్ల లోపు రెండు మార్లు, ఆపై 21 ఏళ్ల లోపు మరో రెండు సార్లు ఇలా పెట్టుబడిని విత్‌డ్రా చేసుకోవచ్చు.

పిల్లలు మేజర్లు అయ్యాక ఎన్‌పీఎస్ వాత్సల్య అకౌంట్‌ను సాధారణ ఎన్‌పీఎస్ అకౌంట్‌లా వారే స్వయంగా నిర్వహించుకోవచ్చు. కాబట్టి, తమ సంతానానికి ఆర్థిక భద్రతను కల్పించాలనుకునే వారికి ఈ పథకంతో అద్భుతమైన ఫలితాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# విప్రో లాభంలో 7% క్షీణత
### కొత్త కార్మిక చట్టాల అమలు ప్రభావం
### మధ్యంతర డివిడెండ్ రూ.6

ఐటీ సేవల సంస్థ విప్రో, అక్టోబరు-డిసెంబరు త్రైమాసికానికి రూ.3,119 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.3,353.80 కోట్లతో పోలిస్తే ఇది 7% తక్కువ. కొత్త కార్మిక చట్టాల అమలు కోసం రూ.302.80 కోట్లను కేటాయించాల్సి రావడం ఇందుకు కారణం. పునర్నిర్మాణ ప్రక్రియ కోసం రూ.263 కోట్లు వెచ్చించడమూ కంపెనీ లాభంపై ప్రభావం పడింది. కార్యకలాపాల ఆదాయం రూ.22,318.80 కోట్ల నుంచి 5.5% పెరిగి రూ.23,555.80 కోట్లకు చేరింది. 2025-26 జులై- సెప్టెంబరుతో పోలిస్తే సమీక్ష త్రైమాసికంలో లాభం 3.9% తగ్గినా, ఆదాయం 3.8% పెరిగింది.

అక్టోబరు- డిసెంబరులో ఐటీ సేవల విభాగ ఆదాయం 2.63 బిలియన్ డాలర్లుగా నమోదైంది. నాలుగో త్రైమాసికం (జనవరి- మార్చి)లో ఈ ఆదాయం స్థిర కరెన్సీ రూపేణా 2.64- 2.69 బిలియన్ డాలర్ల శ్రేణిలో నమోదుకావచ్చని అంచనా వేసింది. అంటే అక్టోబరు-డిసెంబరుతో పోలిస్తే 0-2% పెరగొచ్చు.



'మా వ్యాపార విభాగాలన్నీ అంచనాలకు తగ్గట్లుగానే రాణించాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఒక వ్యూహాత్మక అవసరంగా మార డంతో, మా ఏఐ-ఆధారిత ప్లాట్‌ఫామ్స్, సొల్యూషన్స్‌కు అధిక ఆదరణ లభిస్తోంది. పలు ఆర్డర్లను దక్కించుకోవడంలో విప్రో ఇంటెలిజన్స్ కీలక పాత్ర పోషించింది. అంతర్జాతీయంగా మా ఆవిష్కరణల నెట్‌వర్క్‌నూ విస్తరిస్తున్నాం'

-శ్రీని పల్లియా, సీఈఓ, ఎండీ, విప్రో

ఐటీ సేవల విభాగం నిర్వహణ మార్జిన్ 17.6 శాతానికి పెరిగింది. గత కొన్నేళ్లలోనే తమకు ఇది అత్యుత్తమమని కంపెనీ తెలిపింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో మొత్తంగా 3.3 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయి. 2024-25 ఇదే కాలంతో పోలిస్తే కొత్త ఆర్డర్ల విలువ 5.7% తగ్గింది. 6529 మంది సిబ్బంది జతచేరారు .

అక్టోబరు- డిసెంబరులో విప్రో మొత్తం సిబ్బంది సంఖ్య 6,529 పెరిగి 2,42,021కు చేరింది. 400 మంది ఫ్రెషర్ల (తాజా ఉత్తీర్ణుల)ను సంస్థ ఈ త్రైమాసికంలో చేర్చుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కంపెనీలో చేరిన ఫ్రెషర్ల సంఖ్య 5000కు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 10,000 మంది ఫ్రెషర్లను చేర్చుకోవాలని గతంలో నిర్ణయించినా.. 7500-8000కు ఇది పరిమితం అయ్యే పరిస్థితి ఉంది. ప్రాంగణ ఎంపికలు జరుపుతున్నట్లు సంస్థ వివరించింది. సిబ్బంది వలసల రేటు 14.9% నుంచి 14.2 శాతానికి తగ్గింది.

అక్టోబరు- డిసెంబరులోనే హార్మన్‌కు చెందిన డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్స్ (డీటీఎస్) వ్యాపార విభాగాన్ని 375 మిలియన్ డాలర్ల (సుమారు రూ.3,270 కోట్ల)కు కొనుగోలు చేసే ప్రక్రియను విప్రో పూర్తి చేసింది. రూ.2 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.6 మధ్యంతర డివిడెండు చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకు రికార్డు తేదీగా జనవరి 27ను నిర్ణయించింది. ఫిబ్రవరి 14న లేదా ఆ లోపే దీనిని చెల్లించనుంది.

---

### నట పరిపాలనా సార్వ భౌముడు
# నందమూరి తారక రాముడు

**తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లోనే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలుగా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు.**

పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అఖిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 44 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమిదేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్. ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్టు విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే



నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకుపోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటరు నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళు కలిగారు. 1947 లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు.

అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో లిమాయాబజార్ణ చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాసు "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు. 1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపించాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయాలు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చారు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ము లాటలు, ఐదేళ్లలో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదాయం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగుదేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెటు కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయినారు.

ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితాలను ప్రసాదించారు. విడిపోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా బాబు నాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దుపరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 17.(నినాదం):** నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీలలో అయిదు రోజుల పాటు నిర్మల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పోయిన సంవత్సరం నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ స్టేడియం సుందరీకరణ పనులు, తదితర ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. హెల్మెట్ ధరించి, నిర్మల్ ఉత్సవాలకు హాజరయ్యే ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ రుసుము పూర్తిగా రాయితీ ఉంటుందని అన్నారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మల్ ఉత్సవాలకు ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానాలు అందించాలని అన్నారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ సమావే శంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో
## ఫ్లూ వ్యాధిని నివారించవచ్చు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 17 (నినాదం) :** ఫ్లూ (ఇన్ఫ్లుయెంజా) అనేది ఒక సాధారణ అంటువ్యాధి అని, ఇది వైరస్ వల్ల కలుగుతుందని, ఇది దగ్గు, తుమ్ముల ద్వారా వ్యాపిస్తుందని వైద్యుని సంప్రదిస్తే పూర్తిగా నయమవుతుందని యశోద ఆసుపత్రి పాల్మానాలజిస్ట్ వై సాయి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నిర్మల్ ప్రెస్ క్లబ్లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శీతాకాలంలో ఈ వ్యాధి ఎక్కువగా ఉంటుందని, ఎప్పుడైనా ఫ్లూ సంక్రమించవచ్చని అన్నారు. అంతేకాకుండా దీనిని కాలానుగుణ (సీసనల్ ) ఫ్లూ అని కూడా పిలుస్తారని, ఇన్ఫ్లుయెంజా ఆర్ ఎన్ ఎ వైరస్ పై కలిగిస్తుందని, ఇది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణమవుతుందన్నారు. ఇన్ఫ్లుయెంజా వైరస్ తీవ్రమైన అనారోగ్యంతో పాటు 0.1% మరణ రేటును కూడా కలిగిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి 65 ఏళ్ల పైబడిన పెద్దవారు, 5 ఏళ్ల లోపు వయస్సు పిల్లలు ఇన్ఫ్లుయెంజా వైరస్ వల్ల ప్రభావితమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. గర్భిణీ స్త్రీలు, గుండెరోగం లేదా బలహీనంగా ఉన్న వ్యక్తులు, ఆస్మా, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు కూడా ఇన్ఫ్లుయెంజా ఇన్ఫెక్షన్ తో ఎక్కువ ప్రమాదం బారిన పడే అవకాశం ఉందన్నారు.

**ఫ్లూ వ్యాధి సంకేతాలు, లక్షణాలు**

మొదట్లో, ఫ్లూ ఒక తీవ్రమైన సాధారణ జలుబులా అనిపించవచ్చని, గొంతు నొప్పి, ముక్కు కారడం, తుమ్ములు వంటి సాధారణ లక్షణాలు ఉండవచ్చని, జలుబు ఫ్లూ మధ్య ప్రధాన తేడా, ఫ్లూ జలుబులా కాకుండా వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దీని ద్వారా ఆకస్మిక జ్వరం గొంతు నొప్పి, ఆకలి తగ్గుదల, తలనొప్పి, పొడి దగ్గు, అలసరం, వికారము, ముక్కు దిబ్బడ వంటివి ప్రధానంగా ఉంటాయన్నారు. వైద్యుల సూచనలు సలహాలు పాటిస్తే వ్యాధి నుండి పూర్తిగా తప్పించుకోవచ్చన్నారు.

## గ్రూప్-3లో ఉద్యోగం సాధించిన గంగాపురి యువకుడు

**ది సీనియర్ అకౌంటెంట్గా బాధ్యతలు స్వీకరణ**



**మంథని టౌన్ జనవరి17 (నినాదం) :** మంథని మునిసి పాలిటీ పరిధిలోని గంగాపురి గ్రామానికి చెందిన అట్టి శ్యాం కుమార్, ఇటీవల నిర్వహించిన గ్రూప్-3 పరీక్షల్లో 800 ల ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందడం ద్వారా తన గ్రామానికి, కుటుంబానికి గర్వకారణంగా నిలిచారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్యాం కుమార్ కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరుల మధ్య విద్యాభ్యాసం కొనసా గించిన ఆయన, అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే లక్ష్యాన్ని వదలకుండా నిరంతరం శ్రమించి రాత్రింబ వళ్లు కష్టపడి చదివిన ఫలితంగానే ఈ గ్రూప్-3 పరీక్షలో విజయం సాధించానని ఆయన ఆనందని వ్యక్తం చేశారు. తన విజయానికి ప్రధాన కారణం తల్లిదండ్రుల దీవెనలు, కుటుంబ సభ్యుల సహకారం, గ్రామ ప్రజల ఆశీ స్సులేనని శ్యాం కుమార్ పేర్కొన్నారు. చదువుపై తనకు ఉన్న నమ్మకం, పట్టుదలే తనను ముందుకు నడిపిం చాయని ఆయన అన్నారు. పెద్దపల్లి ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్గానియామకం పొందిన శ్యాం కుమార్, సోమవారం నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించ నున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం రావడం తన జీవితంలో మర్చిపోలేని ఘట్టమని ఈ అవకాశం లభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి శ్రమిస్తే తప్పకుండా విజయం సాధించగలరని శ్యాం కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగాపురి గ్రామ ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్యాం కుమార్ను అభినందిస్తూ, ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతకు ఆయన విజయం స్పూర్తిదా యకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో 9 వార్డు బరిలో తొర్రికొండ ప్రభాకర్

**వార్డును అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి**





**సుల్తానాబాద్, జనవరి 17(నినాదం):** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆశీస్సులతో 9 వ వార్డు బరిలో ఉంటున్నా రని వార్డు ప్రజలు ఆశీర్వదించాలని తొర్రికొండ ప్రభాకర్ కోరారు. ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే ఆశీస్సులతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. శనివారం సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని 9 వార్డులో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడు గుతూ సమస్యలు తెలుసుకున్నాడు. ప్రజా సమ స్యలపై అవగాహన ఉందని, సమస్యల పరిష్కా రానికి సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. 9 వార్డు కౌన్సిలర్ గా నిండు మనసుతో ఆశీర్వదించండి, ప్రజల కష్టసుఖాలకు అందుబాటులో ఉంటూ, కనీ స సౌకర్యాలను కల్పించేందుకు కాకుండా, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దు తానని తొర్రికొండ ప్రభాక ర్ ప్రజలకు హామీ ఇచ్చారు.

## పలు కుటుంబాలను పరామర్శాంచిన మాజీ ఎమ్మెల్యే



**మంథని జనవరి 17( నినాదం) :** ముత్తారం మండలంలో ఇటీవలే మరణించిన పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శనివారం పరామర్శించారు. మైదంబండ గ్రామంలో సిపెల్లి మొగిలయ్య,బందారపు సారక్క ఇటీవలే మరణించగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,ప్యాక్స్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచ్ నూనె కుమార్,నాయకులు నాంసాని సమ్మయ్య,జంగ వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మాట నిలబెట్టుకున్న టెమ్రీస్ సెక్రటరీ షేఫియుల్లా**



**సుల్తానాబాద్, జనవరి 17(నినాదం):** బాధిత కుటుంబానికి టెమ్రీస్ సెక్రటరీ షేఫియుల్లా 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మాట నిలుపుకున్నారు. సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3లో ఇంటర్ చదు వు తున్న నదీమొద్దీన్ అనే అబ్బాయి ప్రమాదవ శత్తు లారీ డీకొని మరణించారు. బాధిత కుటుం బానికి టెమ్రీస్ సెక్రటరీ షేఫియుల్లా సొసైటీ తరపు న 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అంద చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటి వర కు కుటుంబానికి కరీంనగర్ బాయ్స్- 3తో పాటు కరీంనగర్ బాయ్స్ 1, కరీంనగర్ బాయ్స్ 2, కరీంనగర్ గర్ల్స్ -2, సిరిసిల్ల గర్ల్స్ కళాశాలలోని ప్రిన్సి పాల్స్ ఉపాధ్యాయులు కలిసి ఒక లక్ష ముప్పై ఏడు వేల రూపాయలను, బాలుడి అంత్యక్రియల కొరకు మైనారిటీ సొసైటీ ర 20వేలు అందజేసిం దని బాయ్స్-3 ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ తెలిపారు. హెడ్ ఆఫీస్ పంపిన చెక్కును జిల్లా ఇంచార్జ్ అధికారి సుభాన్ , జిల్లా సమన్వయ అధికారి శ్రీమతి విమల, బాయ్స్- 1 ప్రిన్సిపాల్ మహేష్ , బాయ్స్ -2 ప్రిన్సిపాల్ సురేష్ ,గర్ల్స్ 2 ప్రిన్సిపాల్ సరిత,విజిలెన్స్ అధికారులు అక్రమ్ పాషా, ఇంతియాజ్ ఖాన్, డిప్యూటీ వార్డెన్ ఉస్మా న్, ఉపాధ్యాయ బృందం కలిసి నదీమొద్దీన్ కుటుంబానికి అందచేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సెక్రటరీ షఫీయుల్లా కి, కళాశాల ప్రిన్సిపాల్, ఇతర కళాశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయ బృందానికి నదీమొద్దీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక



**మంథని జనవరి 17 (నినాదం) :** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా దేశిని రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రక్త క్యాన్సర్ను సరైన సమయంలో గుర్తిస్తే తప్పక నయమవుతుంది



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 17.(నినాదం):** నిర్మల్ జిల్లాకు చెందిన 34 ఏళ్ల అహ్మద్ బైగ్ అనే యువకుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆక్యూట్ మైలోయిడ్ లుకీమియా అనే రక్త క్యాన్సర్ నుండి మలక్పేట్ యశోదా ఆసుపత్రి వైద్యుల కృషితో క్షేమంగా బయటపడ్డారు. గత రెండు నెలలుగా పదేపదే జ్వరం, దగ్గు మరియు తీవ్రమైన బలహీనతతో బాధపడుతున్న ఆయనను అత్యవసర స్థితిలో ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అది వేగంగా వ్యాపించే రక్త క్యాన్సర్ అని గుర్తించారు. ఆ సమయంలో రోగి శరీరంలో రక్షణ కణాలు పడిపోయి ఇన్ఫెక్షన్లు తీవ్రమవడమే కాకుండా, రక్తస్రావం జరిగే ప్రమాదకర స్థితి నెలకొంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం తక్షణమే స్పందించి చికిత్స ప్రారంభించింది. రోగికి ద్రవాలు, యాంటీబయోటిక్స్ అందిస్తూనే, క్యాన్సర్ కణాలను నాశనం చేసేందుకు ఇండక్షన్ కీమోథెరపీ ఆ తర్వాత హైడాక్ కన్సాలిడేషన్ ప్రక్రియలను విజయవంతంగా నిర్వహించారు. రక్తంలో రక్షణ కణాలు తగ్గడం వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పటికీ, నిరంతర పర్యవేక్షణ మరియు అత్యాధునిక చికిత్సా విధానాల ద్వారా వైద్యులు ఇన్ఫెక్షన్లను నియంత్రించి రోగిని ప్రాణాపాయం నుండి తప్పించారు. సకాలంలో సరైన చికిత్స అందడం వల్లే ఈ విజయం సాధ్యమైందని డాక్టర్ రోహిత్ రెడ్డి పేర్కొనగా, యశోదా ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాసరెడ్డి మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర వైద్య బృందాన్ని అభినందించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి సంక్లిష్టమైన క్యాన్సర్ కేసులను కూడా విజయవంతంగా నయం చేయగలమని వారు తెలిపారు. ప్రస్తుతం అహ్మద్ బైగ్ కోలుకొని పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకున్నారు. మరిన్ని వివరాల కోసం 97057 71230 లేదా 99499 98378 నంబర్లను సంప్రదించవచ్చన్నారు

# లాటరీ విధానంలో మహిళా రిజర్వేషన్ వార్డుల ఖరారు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**గోదావరిఖని, జనవరి 16 (నినాదం) :** పెద్దపెల్లి జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా రిజర్వేషన్ వార్డులను లాటరీ విధానంలో ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు/డివిజన్ రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మున్సిపల్ వార్డులు, డివిజన్లను రిజర్వేషన్ వారీగా కేటాయించే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా లాటరీ విధానంలో నిర్వహించామని తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మొత్తం 124 వార్డుల్లో 50 శాతం మహిళలకు కేటాయించామని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు చెప్పారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో వార్డుల సంఖ్యలో మార్పులు లేనందున గత ఎన్నికల మాదిరిగానే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సీట్లను రిజర్వు చేసినట్లు తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60కు పెరిగినందున ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ సీట్లు, అలాగే బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ సీట్ల కేటాయింపులు చేపట్టినట్లు వివరించారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రోటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ వార్డుల కేటాయింపు ఉంటుందని, రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య పెరిగిన కారణంగా కొన్ని రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

**రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి:**

ఎస్సీలకు-రామగుండం 13, పెద్దపల్లి 4, మంథని 2, సుల్తానాబాద్ 2.ఎస్టీలకు- రామగుండం 1, పెద్దపల్లి 1, మంథని 1, సుల్తానాబాద్ 1.బీసీలకు- రామగుండం 16, పెద్దపల్లి 13, మంథని 3, సుల్తానాబాద్ 4 స్థానాలు రిజర్వు అయ్యాయని తెలి పారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీల వార్డుల వారీగా రిజర్వేషన్ వివరాలను ప్రకటిస్తూ, లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్తో పాటు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు గట్టేపల్లి విద్యార్థినిలను
## అభినందించిన హెచ్ఎం అన్నపూర్ణ



**సుల్తానాబాద్, జనవరి 17(నినాదం):** రాష్ట్రస్థాయి క్రీడలకు గట్టేపల్లి విద్యార్థినిలు ఎంపి కయ్యారని హెచ్ఎం అన్నపూర్ణ తెలిపారు. సుల్తా నాబాద్ మండలం గట్టేపల్లి హై స్కూల్ విద్యార్థిని లు ఇటీవల ఎన్ టి పి సి నిర్వహించిన జిల్లా సా యి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభను చాటి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. హప్సా 14 రన్నింగ్ విభాగం లో, 12 షాట్ పుట్ విభాగంలో ఎంపిక కావడం జ రిగింది. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18న ఆది లాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని, క్రీడల ప్రతిభను చాటిన విద్యార్థుల ను హై స్కూల్ హెచ్ఎం అన్నపూర్ణ , ప్రైమరీ స్కూ ల్ హెచ్ఎం విజయేందర్, వ్యాయామ ఉపాధ్యా యుడు ప్రణయ్, హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రా మస్తులు అభినందించారు.

## సమ్మక్కసారక్క జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 17 (నినాదం):** ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ గుట్టలో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్లను ఎమ్మెల్యే ఆయన నివాసంలో శనివారం కమిటీ సభ్యులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,కొలనూరు సమ్మక్క సారలమ్మ జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా 95 లక్షలతో తారు రోడ్డు నిర్మాణాన్ని 20 రోజులలో నిర్మించినట్లు తెలిపారు. ఈజాతరకు మహారాష్ట్రతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి అధికంగా భక్తులు వస్తారని,జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధితోనే విమర్శలకు సమాధానం

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**అభివృద్ధే మా జవాబౌ విమర్శలకు పనులతోనే సమాధానం**

**రామగుండం పునర్వైభవానికి అడుగులు**

**అభివృద్ధి బాటలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**వాగ్దానాలు కాదు, విజన్-వర్క్ మార్పు దిశగా రామగుండం**





**గోదావరిఖని, జనవరి17 (నినాదం) :** విమర్శలకు మాటలతో కాకుండా అభివృద్ధితోనే సమాధానం చెబుతామని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీలో రూ.30 లక్షలతో డైలీ మార్కెట్ అభివృద్ధి పనులు, గోదావరిఖని చౌరస్తాలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో వీధుల పేర్ల సూచిక బోర్డులను ప్రారంభించారు. అలాగే రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మజీద్ కార్నర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామగుండం నగర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. రామగుండం నగరాన్ని విద్య, వైద్య, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని తెలిపారు. వేల కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ ప్రాజెక్టులు, రూ.150 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి, క్యాత్ ల్యాబ్ సౌకర్యం, రూ.230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు వంటి కీలక పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఉత్తర తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు దీటుగా రామగుండం నగరాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నామని తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలోనే నగరంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని, ప్రజల విశ్వాసమే తనకు బలం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఎస్ . ఇ . గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి వి రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ తో పాటు నాయకులు మనాలి రాజ్ ఠాకూర్ , మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్ల జాబితా వార్డులు ఖరారు

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 17 (నినాదం) :** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని మూడు మున్సి పాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులు, డివిజన్ రిజర్వేషన్ లు ఖరారు చేసే ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ మున్సిపల్ వార్డు,డివిజన్ లను రిజర్వేషన్ వారీగా కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 124 వార్డులలో 50 శాతం మహిళలకు కేటాయిస్తున్నట్లు,వీటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఖరారు చేశామని అన్నారు. పెద్దపల్లి,మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల వార్డు సంఖ్య లో మార్పులు లేకపోవడంతో గత ఎన్నికల మాదిరిగానే ఎస్సి,ఎస్టీ, బీసీ లకు సీట్లను రిజర్వు చేశామని , రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60 కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి, ఎస్టీ సీట్లు, బీ.సి.సీట్లను బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కేటాయింపులు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి,మంథని,సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రోటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ వార్డుల కేటాయింపు ఉంటుందని, రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య పెరిగినందున రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉండవచ్చని అన్నారు. ఎస్సీలకు రామగుండం లో 13,పెద్దపల్లిలో 4, మంథని లో 2,సుల్తానాబాద్ లో 2 , ఎస్టీ లకు రామగుండంలో 1,పెద్దపల్లిలో 1, మంథని లో 1,సుల్తానాబాద్ లో 1, బీసీలకు రామగుండం లో 16, పెద్దపల్లిలో 13,మంథని లో 3, సుల్తానాబాద్ లో 4 స్థానాలు రిజర్వ్ అయ్యాయని అన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయిం చిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ,మున్సిపల్ కమిషనర్లు, వెంకటేష్, రమేష్,మనోహర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు ట్రస్ట్ బోర్డ్

## కమిటీలో 13 మంది మహిళలే
## చైర్ పర్సన్‌గా ఇర్ప సుకన్య సునీల్ దొర
## ప్రమాణం చేయించిన ఈఓ
## హాజరైన మంత్రి సీతక్క




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మేడారం (నినాదం):**
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ ట్రస్ట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎక్స్ అఫీషియో మెంబర్ గా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్ పర్సన్ గా ఇర్ప సుకన్య సునీల్ దొర నియామకమయ్యారు. కమిటీలో ఇందులో మహిళలకే ప్రాధాన్యం దక్కింది. మొత్తం 14మంది కమిటీ సభ్యుల్లో 13 మంది మహిళలే ఉన్నారు. వీరిలో గీకురు భాగ్య, మైపతి రచన, సూదిరెడ్డి జయమ్మ, పాయం రమణ,, పులుసం పుష్పమ్మ, గుంటోజు పావని, పొడెం రాణి, జనగాం గంగా లక్ష్మి, భూక్య వసంత, ఇజిగిరి మమత, గంటమారి భాగ్యలక్ష్మి, చింత చంద్రావతితో పాటు సిద్ద బోయిన జగ్గారావు ఉన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్పర్సన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బోర్డు సభ్యులతో మేడారం ఈఓ వీరస్వామి ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీలో 13మంది మహిళ లకే పట్టం కట్టడంతో మహిళా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతుంది.

# నిజాలను నిర్భయంగా నిగ్గుతేల్చేదే నినాదం



**కుత్బుల్లాపూర్, జనవరి 17 (నినాదం)**
నినాదం పత్రిక యాజమాన్యం ప్రచురించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేఎం ప్రతాప్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా నిగ్గు తేల్చేదే నినాదం దినపత్రిక అని రాబోయే రోజుల్లో నినాదం పత్రిక మరింత అభివృద్ధిని సాధించి ప్రజల మన్ననలను మరింత పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వినాదం పత్రిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ సంజీవరెడ్డి, అల్వాల్ విలేఖరి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకం

## ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**మోర్తాడ్ (జనవరి 17) నినాదం:**
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు ఒక బలమైన వారధిగా నిలవాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని 'ప్రజా నిలయం'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 'నినాదం' దినపత్రిక యొక్క నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభమైన పత్రికా రంగం పటిష్టంగా ఉన్నప్పుడే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ పాలకులను అప్రమత్తం చేయడంలో పత్రికల పాత్ర అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 'నినాదం' పత్రిక ప్రతినిధులతో పాటు, బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారదర్శకంగా మున్సిపల్ రిజర్వేషన్‌ల ప్రక్రియ

## జిల్లా ఎన్నికల అధికారి...జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్‌భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్‌ల ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం ఐడీఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 వార్డులకు గాను ఎస్టీ – 2, ఎస్సి – 6, బిసి – 7, అన్ రిజర్వ్డ్ – 15 స్థానాలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ఎస్టీ వార్డుల్లో 1 మహిళకు, ఎస్సి వార్డుల్లో 3 మహిళలకు, బిసి కేటాయించిన 7 స్థానాల్లో 3 మహిళలకు, అన్ రిజర్వ్డ్ 15 స్థానాల్లో 8 మహిళలకు రిజర్వేషన్లు కేటాయించినట్లు వివరించారు. రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ మధ్య లాటరీ పద్ధతిలో నిర్వహించామని, ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి

## సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్

**ధర్మపురి జనవరి 17 ( నినాదం)**
గ్రామీణప్రాంత దివ్యాంగులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు శనివారం ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో అక్కెనపల్లి బాబుకుమార్ కు రెట్రో ఫిట్టెడ్ స్కూటీని సర్పంచ్ బాలా గౌడ్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులు మనో ధైర్యంతో ముందుకు సాగాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వారికి భరోసాగా నిలుస్తుందన్నారు . దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. లబ్ధిదారుడు బాబుకుమార్ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందపల్లి సర్పంచ్ లలిత గ్రామ అధ్యక్షుడు పురం శెట్టి మల్లేశం గోవింద పల్లె నేరెళ్ల మాజీ ఎంపిటిసి ఇంద్రాల మల్లేశం నేరెళ్ల గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు



# ప్రభాస్ స్పిరిట్‌కు డేట్ ఫిక్స్

## 2027 మార్చి 5న విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్,సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం 2027 సంక్రాంతి బరిలో నిలుస్తుందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీపై చిత్ర యూనిట్ క్లారిటీనిస్తూ ఒక కీలక ప్రకటన చేసింది, అందరూ ఊహించినట్లుగా సంక్రాంతికి కాకుండా, ఈ చిత్రం 2027, మార్చి 5న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి రేసు నుండి తప్పుకున్నప్పటికీ,



మార్చి 5న విడుదల కావడం వల్ల ఈ సినిమాకు లాంగ్ సమ్మర్ సీజన్ ప్లస్ పాయింట్‌గా మారనుంది, పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించనున్న ఈ సినిమా కోసం సందీప్ రెడ్డి వంగా ఒక విభిన్నమైన, రా యాక్షన్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ తన కెరీర్లో మొదటిసారిగా ఒక సీరియస్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో మెరవనున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వంగా తీస్తున్న సినిమా కావడంతో వరల్డ్ వైడ్ మార్కెట్ ఈ చిత్రంపై కన్నేసింది.



## మన శంకరవరప్రసాద్ గారు

# రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు

టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్న సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టెనర్ పండగకు విడుదలై థియేటర్లలో జోరుగా సాగుతోంది. ప్రమోషన్ల దశ నుంచే భారీ అంచనాలు ఏర్పడగా, విడుదల తర్వాత ఆ అంచనాలను వసూళ్ల రూపంలో నిజం చేస్తోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు తరలిరావడంతో అన్ని ప్రాంతాల్లోనూ షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. వీకెండ్ కావడంతో కలెక్షన్లు మరింత ఊపందుకున్నాయి. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌లోనూ ఈ సినిమానే ముందంజలో ఉంది. బుక్‌మైషో వేదికగా ఇప్పటివరకు దాదాపు 2.5 మిలియన్ల టికెట్లు అమ్ముడవడం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనం.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా తొలి రోజే భారీ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. ఆ తర్వాత రోజురోజుకీ వసూళ్లు పెరుగుతూ మూడో రోజుకు రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను, నాలుగో రోజుకు రూ.200 కోట్ల క్లబ్‌ను దాటింది. తాజాగా ఐదు రోజుల కలెక్షన్లను మేకర్స్ అధికారికంగా ప్రకటించగా, ప్రపంచవ్యాప్తంగా రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వెల్లడిరచారు. ఇది ఒక ప్రాంతీయ సినిమాకు ఆల్‌టైమ్ రికార్డు అని పేర్కొంటూ స్పెషల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశారు.నిర్మాతల ప్రకటనలో 'ప్రతి మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' డామినేషన్ కొనసాగుతోంది. మెగా సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.226 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. ఇది రీజినల్ సినిమా చరిత్రలో అరుదైన ఘట్టం' అని పేర్కొన్నారు. వీకెండ్ మొత్తం సినిమా ట్రెండ్ కొనసాగుతుందని కూడా వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా నయనతార నటించగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించారు. వీటీవీ గణెళిష్, యూట్యూబర్ నందన తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.





# హిట్టు కొట్టి చూపించా: శర్వానంద్

'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షివైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు అన్నారు.

NINADAM CINEMA

### సారా అర్జున్ అంగీకరించకపోతే..

# యుఫోరియా ఆపేయాలనుకున్నాం

## గుణశేఖర్



'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది. ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు.

'''యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసింది''

''ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు స్వప్నగానే ('ఒక్కడు'లో భూమిక పాత్ర పేరు) కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొాదుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది''. ''కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు. 50 ఏళ్లు వచ్చినా 5,6 ఏళ్ల వాళ్లకు మాత్రమే తల్లిగా చేస్తామని రూల్స్ పెడుతున్నారు. భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. 'యుఫోరియా' రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా ప్రశంసలు అందుకుంటుంది. హ్యాట్సాఫ్ భూమిక'' అంటూ గుణ శేఖర్ ప్రశంసలు కురిపించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787